క్లుప్తంగా

కొనసాగుతున్న దీక్ష

భువనగిరి : వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ వేములకొండ గ్రామాన్ని మండలం చేయడానికి కావాల్సిన అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వేములకొండ మండల సాధన సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా జగతయ్య

ఆలేరురూరల్ : కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా చిరబోయిన జగతయ్యను నియమిస్తూ ఆదివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో ఎంపీపీ గందమల్ల అశోక్ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొండ్రాజు వెంకటేశ్వర్లు, గొట్ట విజయేందర్‌రెడ్డి, రాజ, మహేష్, ఇమ్రాన్, బాలరాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గుండాల : ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలన్నారు. ఆయన వెంట సీపీఎం మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, ఎండీ.ఖలీల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్‌లో చేరినవారితో దామోదర్ రెడ్డి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన పల్లపు సమ్మయ్య ఆదివారం సూర్యాపేటలో మాజీ మంత్రి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా సమ్మయ్యకు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్, గుండు శ్రీను, ఆలకుంట్ల రాజు, పల్లపు శ్రీరామ్, పల్లపు మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి

బొమ్మలరామారం : సీఎం కేసీఆర్ పేదల పక్షపాతని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యానారయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలగొని వెంకటేష్ గౌడ్ అన్నారు. మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో పలువరికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొండోజు అంజనేయులు, సర్పంచ్ బట్కీరు బీరప్ప, ఉప సర్పంచ్ రామిడి రాంరెడ్డి,జూపల్లి భరత్, మంత్రాల శ్రీహరి,రామిడి నర్సింహ రెడ్డి, మౌలాన పాష, కొండోజు మురళి, కట్టా సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం



తహసీల్దార్ పద్మసుందరిని సన్మానిస్తున్న ఎంపీపీ సుధీర్ రెడ్డి

బొమ్మలరామారం : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం మండలంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న పద్మసుందరిని, , బీబీనగర్‌కు బదిలీపై వెళ్లిన ఎంఆర్ఐ వెంకట్ రెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస రావు, డిప్యూటీ తహసీల్దార్ రామానుజా చార్యలు, పీఏసీఎస్ చైర్మెన్ గూదే బాల్ నర్సింహ, వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, మాజీ ఎంపీపీ బొల్లంపల్లి తిరుపతి రెడ్డి, విజయ రామారావు, ఏఎల్ఓ శ్రీనివాస్, భరత్ పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

యాదగిరిగుట్ట రూరల్: ఈ నెల 22న ఆలేరులో నిర్వహించనున్న వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నియోజకవర్గ స్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని సైదాపురం, మాసాయిపేట, గౌరాయపల్లి గ్రామంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీపీఆర్‌డీ జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత, రుద్రబోయిన సంగీత, రాణి, ఇమాంబి, జంగయ్య, గౌరి, బాబు, రాజు, రమేష్, వెంకటేశం, సత్యం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నకు నివాళి

భువనగిరి : సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని ఆదివారం ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఖిలా వద్ద పాపన్న ఉన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేంద్ర మహారాజ్, నాయకులు వినోద్, నర్సింగ్, లింగస్వామి, సంజీవ, మహేష్, పరుశురాం, సాయికిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధమవుతున్న బీఎన్ తిమ్మాపురం

- నూతన లేఅవుట్‌లో 23 నుంచి 26 వరకు బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు
- ఆంజనేయస్వామి గుడికి శంకుస్థాపన
- ఆ తర్వాత గ్రామ దేవతల పండుగలు



బొడ్రాయి ప్రతిష్ఠాపనకు నిర్మిస్తున్న దిమ్మె



హోమం కోసం ఏర్పాటు చేస్తున్న పందిరి

భువనగిరిటౌన్ : నృసింహసాగర్(బస్వాపురం) రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బీఎన్ తిమ్మాపురం గ్రామస్తులు నూతన గ్రామ నిర్మాణానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పునరావాసం కింద భువనగిరి పట్టణ శివారులోని హుసేనాబాద్ వద్ద సర్వే నంబర్ 107లో ప్రభుత్వం కేటాయించిన 28 ఎకరాల స్థలం కేటాయించింది. ఇప్పటికే గ్రామస్తులకు 1,053 ప్లాట్లు పంపిణీ చేసి పరిహారం కూడా చెల్లించింది. దీంతో గ్రామస్తులు నూతన గ్రామ నిర్మాణంపై దృష్టి సారించారు.

మూడు రోజుల పాటు పండుగ

ఊరంటే వేయ్యేళ్ల పంట కాబట్టి నూతన గ్రామాన్ని శాస్త్రోక్తంగా నిర్మించుకోవాలని బీఎన్‌తిమ్మాపూరం వాసులు సమావేశమై తీర్మానం చేశారు. ఈ నెల 23నుంచి 26వ తేదీ వరకు బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు జరుపుకోవడంతో పాటుఆంజనేయస్వామి గుడికి శంకుస్థాపన చేయనున్నారు. ఆ తర్వాత గ్రామ దేవతల పండుగలు జరుపుకొని ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు.

తరలిరానున్న గ్రామస్తులు

నూతన లేఅవుట్‌లో మూడు రోజుల పాటు బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు, ఆంజనేయస్వామి ఆలయ శంకుస్థాపనలో గ్రామస్తులతా మూకుమ్మడిగా పాల్గొననున్నారు. వారికి కేటాయించిన ప్లాట్‌ల వద్ద టెంట్లు వేసుకొని మూడు రోజుల పాటు ఉత్సవాలు, హోమాది పూజల్లో పాల్గొంటారు. హోమం కోసం 21 గుండాలను సిద్ధం చేస్తున్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొంటారు.

మూడు రోజుల పాటు భోజన ఏర్పాట్లు

మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు బీఎన్ తిమ్మాపురం గ్రామస్తులతో పాటు వారి బంధువులకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి భోజన సౌకర్యం ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం భారీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత

ఆలేరురూరల్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో అర్హులైన 65మంది పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకున్న వారికి ప్రభుత్వ అందించిన 58, 59 జీ.ఓ ద్వారా కొన్ని వేల మందికి లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అర్హులైన పేదవారు ఉన్నట్లయితే త్వరలో గ్రామకంఠం స్థలంలో జాగ ఉండి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ అమరేందర్, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, కౌన్సిలర్లు నర్సింహులు, బేతిరాములు, మార్కెట్ డైరెక్టర్లు కుండె సంపత్, పత్తి వెంకటేష్, పూల శ్రవణ్, బీఆర్ఎస్ నాయకులు పుట్ట మల్లేషం, జంపాల దశరథ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పంపిణీలో అర్హులకు అన్యాయం

ఆలేరురూరల్ : ఇళ్ల స్థలాల పంపిణీలో అర్హులకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వట్టిపల్లి సిద్దిరాజు ఆరోపించారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆలేరు మున్సిపాలిటీ 6వార్డు బాహదూర్‌పేటలోని 71, 72 సర్వే నంబర్ గల ప్రభుత్వ భూమిలో అర్హులను కాదని అనర్హులకే ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరికి ఇళ్ల స్థలాలు పట్టాలను ఎలా పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు , పరుశ నరేష్, కార్తీక్, రాజేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాల మహోత్సవం



ఆత్మకూరు(ఎం): బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు



సంస్థాన్ నారాయణపురంలో..



వలిగొండ మండలం సాయిరెడ్డి గూడెంలో బోనాలు ఎత్తుకుని ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు

భువనగిరి : వలిగొండ మండలంలోని అక్కంపెల్లి మదిర గ్రామమైన సాయిరెడ్డి గూడెంలో ఆదివారం ముత్యాలమ్మ బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్లు, డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలతో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గూడూరు అశోక్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, సురేష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని పలు గ్రామాల్లో బోనాల పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలతో ప్రదర్శనగా వెళ్లి ముత్యాలమ్మ అమ్మవారికి, బీరప్ప, కంఠమహేశ్వరస్వామికి పూజలు చేశారు. గ్రామాల్లో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ దొమ్మేటి నాగరాజు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో పలువురు గౌడ కులస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. బొమ్మలరామారం మండలం రామలింగంపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి, గుట్ట పట్టణ అధ్యక్షుడు బందారపు బిక్షపతిగౌడ్, నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, ముక్కెర్ల వెంకటేష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో కుంటుపడిన అభివృద్ధి

ఆత్మకూరు(ఎం): బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని పారుపల్లిలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి క్యాన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ బండ హంసమ్మ, నాయకులు బత్తిని ఉప్పలయ్య, తండ శ్రీశైలం, కట్టికోల హన్మంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చౌటుప్పల్ : సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల 1997–98బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు. మృతి చెందిన మిత్రుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పున్న సదానందం, తాడూరి పరమేష్, మజీద్, యాదయ్య, ఉపేందర్, ఊడుగు రమేష్, సురేష్, భాను, శ్రీనివాస్, వెంకటేష్, సంతోష్, ఆనంద్, రేణుక, మాధవి, వసంత, అమృత, విజయలక్ష్మి, పద్మ, శైలజ పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009–2010 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాలు, పూల మాలలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం అండెం సంజీవరెడ్డి, ఉపాధ్యాయ బృందం విష్ణువర్ధన్‌రెడ్డి, నరేందర్, వెంకన్న, పరమేష్, జి.వెంకన్న, బాలరాజు, రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, కరుణ, చంద్రకళ, స్వర్ణలత పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గుండాల : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కరపత్రం ఆవిష్కరణ

రామన్నపేట : మండలంలో గడిచిన నాలుగేళ్లలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి ఆధ్వర్యంలో రూపొందించిన ప్రగతి నివేదన కరపత్రాన్ని ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక బీసీ కాలనీలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. రామన్నపేట అభివృద్ధికి రూ. 25కోట్లు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, ఎండీ ఆమేర్, ప్రధానకార్యదర్శి జాడ సంతోష్, వార్డుసభ్యులు బడుగు రఘు, బాలగోని శివ, జహేరాబేగం, ఎండీ నాజర్, లవనం రాము, బొడ్డు అల్లయ్య, ఆముద లక్ష్మన్, ఎండీ అన్వర్, జాల అమరేందర్‌రెడ్డి, గాదె రాము, కల్లూరి నరేష్, బాసాని రాజు, గణేష్, ఆరీఫ్, సతీష్, మధు, సాయి, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



భువనగిరి : రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చౌటుప్పల్‌లో..



మోత్కూరు : రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



భూదాన్‌పోచంపల్లిలో..

భువనగిరి : పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకటేశం, పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, దోనకొండ రాములు, ఆదినారాయణ, పిట్టల బాలరాజు, నర్సింహ, ఎండీ తాహెర్, మజాహర్, నజీర్, వెంకటయ్య, సంతోష్ పాల్గొన్నారు. అలాగే స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద నిర్వహించిన రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమంలో నాయకులు జహంగీర్, ప్రదీప్, లాల్‌రాజ్, నర్సింహ్మాచారి, రోజు, గిరీష్, మహేందర్, నాగరాజు, మల్లారెడ్డి పాల్గొన్నారు. మండలంలోని హన్మాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మేటి వెంకటేశం, ఏనుగు ధర్మారెడ్డి, ఆంజనేయులు, గోమారి ఎల్లారెడ్డి, నర్సిరెడ్డి, సందీప్‌గౌడ్, కృష్ణ, సుధాకర్ పాల్గొన్నారు. చందుపట్ల గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిన్నం వెంకటేష్, పార్టీ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీసర్పంచ్ చిన్నం శ్రీనివాస్, చిదురగంటి సురేష్, కంకల సాయిలు, రాములు, శ్రీనివాస్, నవీన్, పరమేష్, సత్తయ్య, జగదీష్ పాల్గొన్నారు.

వలిగొండలో..

భువనగిరి : వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మాజీప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, నాయకులు వాకిటి అనంతరెడ్డి, యుగంధర్‌రెడ్డి, బడుగు సత్యానారాయణ, పబ్బు శ్రీనివాస్‌గౌడ్, బత్తిని నగేష్‌గౌడ్, పలుసం సతీష్‌గౌడ్, పాలకూర వెంకటేశం, బెలిదే శ్రీనివాస్, అశోక్, సయ్యద్ బాబా పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని రామజీపేట, వంగపల్లి, చొల్లేరు, మహబూబ్‌పేట, సైదాపురం గ్రామాల్లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు కుండె సిద్దులు, గాజుల రవికుమార్, గుర్రం బాలస్వామి, పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలో రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు పంజాల రామాంజనేయులుగౌడ్, పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, సత్తిరెడ్డి, వేణుగౌడ్, ముత్యాలు, బస్వయ్య, గోపాల్, శ్రీనివాస్, అంజి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌స్మారక భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, నాయకులు పందుల రాజేష్, కేతరాజు అచ్చయ్య, పెద్దగోని రమేష్, ఎండి.ఖయ్యూం, నల్ల నర్సింహ, కృష్ణ, ఎర్రగోని లింగస్వామి, ఎండీ.ఏజాజ్‌పాష పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, ప్రధానకార్యదర్శి బండారు ప్రకాశ్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మెరుగు శశికళ, వేముల ఆనంద్, కూరపాటి బాబు, మెరుగు యతీనందం, పాండు, ముప్పిడి శ్రీనివాస్, జింకుల కుమార్, సామల సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రమౌళి, నాగరాజు, అంజమ్మ, ముసలయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, జక్కిడి చంద్రారెడ్డి, రాసమళ్ల యాదయ్య, ఎండీ అక్బర్‌అలీ, మారయ్య, సత్యం, నర్సింహ, వెంకటేశం, మార్కెండేయ, పాండు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో దివంగత ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూన్‌రెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, వైస్ ఎంపీపీ పద్మపాపయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జన్నాయికోడె నగేష్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రైవేట్ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవదళ్ అధ్యక్షుడు తలారి అశోక్, యాదగిరి, సురేశ్, సత్యనారాయణ, శ్రీనివాస్, రమేశ్, భాస్కర్, మహేశ్ నాయక్, మహేందర్‌నాయక్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధానకార్యదర్శి తాటిపాముల శేఖర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు తాటిపాముల జంగయ్యగౌడ్, మిర్యాల నరేష్, దొమ్మాటి లింగారెడ్డి, ఐటిపాముల పెద్దులు, కొరబోయిన మధు, గంజి నర్సింహ, భాస్కర్, నిమ్మల మధు, సాగర్ల సైదులు, కర్రె సతీష్, రావిటి రమేష్, మిర్యాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దపడిశాల ఎంపీటీసీ కొర్న నరేష్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ షరోద్దీన్, రామచంద్రయ్య, వెంకన్న, సత్తయ్య, ప్రకాష్, పి.నారాయణ, పి.తిరుపతి, సిరాజోద్దీన్, మధు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్, నాయకులు గుండు శ్రీను, పల్లపు సమ్మయ్య, ఆలకుంట్ల రాజు, శ్రీరామ్, మత్స్యగిరి పాల్గొన్నారు.

పాండురంగ స్వామి భజన మండలి వార్షికోత్సవం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని పాండురంగస్వామి భజన మండలి వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షుడు చక్రాల నర్సింహ, ఉపాధ్యక్షుడు భారత వెంకటేశం, ప్రధానకార్యదర్శి పుప్పాల నాగేశ్వర్, సహాయ కార్యదర్శి దోర్నాల శ్రీనాథ్, కోశాధికారి కొంగరి పండరీనాథ్, పొట్టబత్తిని లక్ష్మయ్య, కొంగరి గోపాలకృష్ణ, భారత గిరివాసు, సీత నాగేశ్వర్, సీత పాండు పాల్గొన్నారు.

కులవృత్తుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

ఆలేరురూరల్ : కులవృత్తుల సంక్షేమానికి సీఎం కృషి చేస్తున్నారని గౌడ ఐక్య సాధన సమితి యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బైరి మహేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్యాంక్ బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటుకు రూ.3 కోట్లు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ ఐక్య సాధన సమితి యువజన అధ్యక్షులు మోరిగాడి శ్రీనివాస్‌గౌడ్, మురళీధర్, బానుప్రసాద్, సాగర్‌గౌడ్, విక్రం, సీసా సాయిరాం పాల్గొన్నారు.

బస్‌పాస్‌లు అందజేత

చౌటుప్పల్ : మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామంలో దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి సహకారంతో ఆదివారం దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, దేవేందర్, చేవెళ్లి కృష్ణ, మాదగోని శేఖర్, పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

భువనగిరి : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని రమణేశ్వరంలో శ్రావణ మాసం సందర్భంగా దశ మహావిద్యా దేవత ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా ఆదివారం శివ లింగాల ప్రతిష్ఠాపనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధగురు రమణానంద మహర్షి 36 విశేష ద్రవ్యాలతో అభిషేకం చేశారు. కాశీ విశ్వేశ్వర లింగం, శ్రీ కాశీ అన్నపూర్ణ మహాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిర్మయి, శివపుత్రిక శివాని, బలరాంరెడ్డి పాల్గొన్నారు.

కారుపోతుల అంజన్న వర్ధంతి

రామన్నపేట : మండల కేంద్రంలో కళాసారథి కారుపోతుల అంజన్న వర్ధంతిని ఆదివారం ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్న ఆడిపాడిన పాటలను ప్రదర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఎం మండలకార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, పీఏఎం జిల్లాఅధ్యక్షుడు గంటెపాక శివకుమార్, నకిరేకంటి సురేష్, గంటెపాక శ్రీకృష్ణ, పండుగ రాజమల్లు, వేముల సైదులు, మజ్జారి సాయి, అశ్విని, నరేష్, ఉదయ్ పాల్గొన్నారు.



అంజన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కళాకారులు

రాగి సహదేవ్‌కు డాక్టర్ ఆఫ్ లిటరేచర్ అవార్డు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రాగి సహదేవ్‌కు చెన్నైలోని 'జీవ థియోలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ' నుంచి డాక్టర్ ఆఫ్ లిటరేచర్ అవార్డు లభించింది. జర్నలిజంతో పాటు సామాజిక సేవలు, కవిత్వంలో రాణిస్తున్నందున అవార్డు అందజేసినట్లు తెలిపా రు. అవార్డును ఎంపవర్ మైండ్స్ ఎడ్యూకేషన్ సొల్యూషన్ (ఎల్.ఎల్.పి) ఫౌండర్ చైర్ విమెన్ డాక్టర్ లతామూర్తి, అఫిటికో లిమిటెడ్ బిజినెస్ ఆఫీసర్ రూపేష్, గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ ఎండీ కండ్లగుంటి బాబు చేతుల మీదుగా అందుకున్నారు.

ఎలక్ట్రికల్ దుకాణాల ఎదుట ఆందోళన

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డు, వలిగొండ రోడ్డులోని ఎలక్ట్రికల్ దుకాణాల ఎదుట ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు ఆదివారం ఆందోళన చేశారు. బ్రాండెడ్ కంపెనీ గా ఉన్న ఫినోలెక్స్ కేబుల్‌వైర్ పేరుతో నాసిరకం కేబుల్ బండిల్‌ను తమకు అంటగట్టారని ఓ వినియోగదారుడు ఎలక్ట్రికల్ యూనియన్‌లో చేసిన ఫిర్యాదు మేరకు యూనియన్ బాధ్యులు సంబంధిత దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి నాసిరకం సామాగ్రి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అనంతరం యూనియన్ ప్రతినిధులు నాసిరకం సామగ్రి అమ్ముతున్న దుకాణాల ఎదుట ఆందోళన నిర్వహించారు.

ఎమ్మెల్యే అవినాష్ యాదవ్ పర్యటనను జయప్రదం చేయాలి

భువనగిరి : వలిగొండ మండలంలో ఈ నెల 22న కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యే అవినాష్ యాదవ్ పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు నాగేలి సుధాకర్ అన్నారు. ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల ఇన్‌చార్జ్ చందా మహేందర్ గుప్తా, సీఎస్ రెడ్డి, సత్తయ్య, కృష్ణ, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్, సుదర్శన్ పాల్గొన్నారు.